- నా తిండిపై ఈడీ రాజకీయం: కేజ్రీవాల్
- స్కాట్లాండ్‌లో తెలుగు విద్యార్థుల దుర్మరణం
- ఎవరెస్ట్ మసాలాలో పురుగుమందు: సింగపూర్
- 'పీఎం ఫ్రీ ల్యాప్‌టాప్'ను నమ్మొద్దు: ఏపీసీటీఈ
- ఎన్‌ఎస్‌జీ చీఫ్‌గా ఐపీఎస్ అధికారి నళిన్ ప్రభాత్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




## 'తొలి' పోలింగ్ 62 శాతం

గత ఎన్నికలతో పోలిస్తే 7 శాతం తగ్గిన ఓటింగ్

నాగాలాండ్‌లో 6 జిల్లాల్లో 'జీరో పోలింగ్'

ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌పై ఓటింగ్ బహిష్కరణ › 6


శనివారం SATURDAY 20.4.2024

హైదరాబాద్ HYDERABAD

పేజీలు: 12 Pages: 12

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 316 ‖ వెల (Price) రూ.6.50

శనివారం, సూర్యోదయం: 5-57, సూర్యాస్తమయం: 6-33. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి రాత్రి 10-41 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి పగలు 2-04 వరకు. వర్జ్యం: రాత్రి 10-12 నుంచి రాత్రి 12-01 వరకు. రాహుకాలం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-40 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-57 నుంచి ఉదయం 6-47 వరకు. అమృతకాలం: ఉదయం 6-50 నుంచి ఉదయం 8-38 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




# కేసీఆర్ పోరుబాట

## 22 నుంచి ఎన్నికల ప్రచారయాత్ర

- రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ బస్సుయాత్ర, రోడ్‌షోలు
- మిర్యాలగూడలో మొదలు.. సిద్దిపేటలో ముగింపు
- జిల్లాల్లో రాత్రి బస.. బహిరంగ సభలకూ యోచన
- ప్రాథమికంగా రూట్‌మ్యాప్ ఖరారు చేసిన బీఆర్‌ఎస్
- రెండు రోజుల్లో పూర్తి ప్రచార షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గులాబీ దళపతి కేసీఆర్ సోమవారం నుంచి జనంలోకి వెళ్లనున్నారు. రోడ్‌షోలు, బస్సుయాత్రలతో రాష్ట్రంలోని అన్ని లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో పర్యటించనున్నారు. ఇప్పటికే చేవెళ్ల, మెదక్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో భారీ సభలు పెట్టి ప్రచారాన్ని ప్రారంభించిన కేసీఆర్.. ఈ నెల 22 నుంచి రోడ్‌షోలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో బస్సుయాత్ర చేస్తూ రోడ్‌షోలలో పాల్గొననున్నారు. రోడ్‌షోలకు సంబంధించిన ప్రాథమిక రూట్‌మ్యాప్‌ను పార్టీ నేతలు సిద్ధం చేశారు. ప్రస్తుతం ప్రతిపాదనల మేరకు రోడ్‌షోలు మిర్యాలగూడ › 3వ పేజీలో

## • గ్యారెంటీల కోసం ఘెరావ్



అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారెంటీలు లోక్‌సభ ఎన్నికలొచ్చినా ఎందుకు అమలుకావడం లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని మహిళలు నిలదీశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా మైల్వార్‌లో ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ఎమ్మెల్యేను మహిళలు చుట్టుముట్టారు. గృహలక్ష్మి కింద ఇస్తామన్న రూ.2500 ఏమయ్యాయని, రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సమాధానం చెప్పలేక మనోహర్‌రెడ్డి అక్కడి నుంచి వెనుదిరిగారు.

అమ్మడానికి కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం అకాలవర్షం పాలైంది. పక్షం రోజులుగా వడ్ల కాంటా కోసం నిరీక్షిస్తున్న రైతులకు చెడగొట్టువాన నష్టాన్నే మిగిల్చింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మార్కెట్ యార్డులో ధాన్యపు రాశులు నీటిపాలవడంతో రైతు వేదన అంతాఇంతా కాదు. శుక్రవారం మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



# కల్లంలో కన్నీళ్లు

## అకాల వర్షానికి తడిసిన ధాన్యపు రాశులు

- కొనుగోలు కేంద్రాల్లో నీటిపాలైన వడ్ల కుప్పలు
- సిరిసిల్ల జిల్లాలో తడిసిన 10వేల క్వింటాళ్లు
- పలు జిల్లాల్లో నేలవాలిన పంటలు.. రాలిన మామిడి
- యాదాద్రి, నిజామాబాద్ జిల్లాల్లో వడగండ్ల బీభత్సం
- ధర్మోరాలో పిడుగుపాటుతో నలుగురికి గాయాలు

అకాల వర్షం రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది. కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. అమ్మేందుకు తెచ్చి ఆరబెట్టిన వడ్లు వాననీటికి కొట్టుకుపోయాయి. గాలివానతో శుక్రవారం పలుజిల్లాల్లో పంటలకూ తీవ్రనష్టం వాటిల్లింది. కోతకొచ్చిన వరిపైరు నేలవాలగా.. చేతికొచ్చిన మామిడి నేల రాలింది. ఉమ్మడి నిజామాబాద్, యాదాద్రి జిల్లాల్లో వడగండ్లవాన బీభత్సం సృష్టించింది. వందలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం కురిసిన వడగండ్ల వాన తీవ్ర నష్టం మిగిల్చింది. డిచ్‌పల్లి, ఇందల్వాయి, సిరికొండ, ధర్పల్లి, మాక్లూర్, నవీపేట్, నందిపేట్ మండలాల్లో కురిసిన వర్షం రైతులకు తీవ్ర కష్టాలు తెచ్చిపెట్టింది. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షపు నీటి ధాటికి కొట్టుకుపోయింది. ఇందల్వాయి మండల కేంద్రంలో చిన్నవాగు నుంచి తండా వరకు ఉన్న సుమారు 50 విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. మాక్లూర్ మండలం ధర్మోరాలో పిడుగుపడి నలుగురు గాయపడ్డారు. నందిపేట్ మండలం ఖుద్వాన్‌పూర్‌లో మూడు › 2వ పేజీలో

## అమ్మబోతే.. అరిగోస

- వడ్లు అమ్మేందుకు రైతు తిప్పలు
- కొనుగోలు కేంద్రాల్లో కొర్రీలు
- 15 రోజులైనా కాని కాంటాలు
- దడపుట్టిస్తున్న చెడగొట్టువానలు
- సెంటర్లలో టార్పాలిన్లు కరువు
- విధిలేక వ్యాపారులవైపు చూపు

› 2



## రుణమాఫీ పేరిట కాంగ్రెస్ దగా

- 70 లక్షల మంది రైతుల్ని వంచించిన సర్కార్
- రుణమాఫీ వందరోజుల్లో చేస్తామనలేదా?
- తొలిసంతకం దానిపైనే అని రేవంత్ అన్లేదా?
- అబద్ధాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పోటాపోటీ
- ఆరు గ్యారెంటీలు కావవి నూరు అబద్ధాలు
- భట్టి మాటలపై మాజీ మంత్రి హరీశ్ ఫైర్ › 5

## రైతుబంధుపై భట్టి వట్టి మాటలు

- 65 లక్షల మందికి ఇచ్చినం: డిప్యూటీ సీఎం
- 61 లక్షల మందికే అందినట్టు వ్యవసాయశాఖ లెక్కలు › 5
- పొంతన లేని గణాంకాలతో గందరగోళం


# వంద రోజుల్లో రుణమాఫీ అనలే

## మాఫీ చేస్తామనే చెప్పినం.. ఎన్నిరోజుల్లో అనేది చెప్పలేదు

- రైతుల బలవన్మరణాలపై నిరాధార ఆరోపణలు
- అన్నదాతల ఆత్మహత్యలపై సమాచారం లేదు
- రాష్ట్రంలో విద్యుత్తు, తాగునీటి సమస్య లేదు
- ఎన్నికలకు ముందు నీటిని వృథాగా వదిలేశారు
- కుట్రలెన్ని చేసినా ఐదేండ్లు మాకు ఢోకా లేదు
- గుదిబండలుగా యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్‌లు
- కేంద్రం 10లక్షల కోట్లు ఇచ్చిందన్నది అబద్ధం
- 10 ఏండ్లల్లో వచ్చింది రూ. 3.70లక్షల కోట్లే
- 93 శాతం మంది రైతులకు భరోసా డబ్బులు
- మీట్ ది ప్రెస్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): రైతులకు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన మాట నిజమే కానీ, వంద రోజుల్లో అని చెప్పలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తామంటూ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై అడిగిన ప్రశ్నకు భట్టి ఇలా సమాధానమిచ్చారు. తెలంగాణ › 5 వ పేజీలో


An Exquisite Collection Of Unregistered Cars By Silver Star

Get the chance to own your dream car, now with the guarantee and the authenticity that Silver Star provides.
A range of vehicles to make every drive memorable awaits!

| Serial Number | Vehicle Name | Year Of Manufacture | Colour | Kms (Approx) |
|---|---|---|---|---|
| 1 | A200 | 2023 | Polar White | 13200 |
| 2 | C200 | 2022 | Selenite Grey | 13400 |
| 3 | C200 | 2022 | Opalith white | 2200 |
| 4 | C200 | 2022 | Mojave Silver | 12200 |
| 5 | E200 | 2023 | Graphite Grey | 12800 |
| 6 | E220d | 2023 | Obsidian Black | 7250 |
| 7 | E220d | 2023 | Obsidian Black | 5100 |
| 8 | EQB3504M | 2023 | Cosmos Black | 5500 |
| 9 | EQE5004M | 2023 | Black | 5100 |
| 10 | GLA220D FL | 2023 | Spectral Blue | 4000 |
| 11 | GLA200 FL | 2023 | Cosmos Black | 5000 |
| 12 | GLB200 | 2023 | Denim blue | 1500 |
| 13 | GLB220d | 2023 | Denim blue | 2000 |
| 14 | GLB220D | 2021 | Patagonia Red Bright | 17400 |
| 15 | GLC300 4M | 2023 | Obsidian Black | 13000 |
| 16 | GLC300 4M | 2023 | Polar White | 9200 |
| 17 | GLC220d4M | 2023 | Nautic Blue | 8300 |
| 18 | GLE450 | 2023 | Selenite Grey | 8700 |

Date : 21st April, 2024
Venue : Silver Star Showroom
Time : 10:00 AM to 7:00 PM

Contact us at Silver Star Hyderabad to know more | +91 7288887800


## ఉద్యోగుల సస్పెన్షన్‌పై స్టే

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

విచారణ జూన్ 25కు వాయిదా

› 5

## భువనగిరి గురుకులానికి ఎస్సీ కమిషన్

ఫుడ్‌పాయిజన్ ఘటనపై 22న జాతీయ బృందం రాక

› 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 56 | 118 | 203 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 140 | 231 |

Conditions Apply

Issued in the interest of consumers





## తమిళనాడు కోసం తెలంగాణ పణం

# ఎత్తు పెంచుడు నిండా ముంచుడే

## ఇచ్ఛంపల్లి బరాజ్‌తో తెలంగాణకు తొలి ప్రమాదం


- దిగువన గోదావరి నీళ్లపై రాష్ట్ర హక్కులు గల్లంతు
- ఎగువన గోదావరి జలాలనూ ఎత్తిపోసుకోలేం
- చుక్కనీటికీ కేంద్రం ముందు మోకరిల్లాల్సిందే
- ఉన్న భూములు సైతం ఇక ఎల్లకాలం ఎండుడే
- బరాజ్ నిర్మాణంలో 23వేల ఎకరాలు మునక
- కాలువల కోసం మరో 18,065 ఎకరాల సేకరణ
- 9 గ్రామాల్లోని 21,575 మంది నిరాశ్రయులు
- అంత నష్టపోయినా తెలంగాణకు దక్కేది శూన్యం
- జాతీయ ప్రయోజనాల పేరిట ఉరి పేనుతున్న బీజేపీ



హైదరాబాద్, ఏప్రిల్19 (నమస్తే తెలంగాణ): ఎగువన ఎత్తిపోసుకోలేం. దిగువన గోదావరి జలాలను వాడుకోలేం. ఇదీ గోదావరి- కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డను వదిలేసి ఇచ్ఛంపల్లి వద్ద బరాజ్‌ను కడితే తెలంగాణకు వాటిల్లే తొలి ప్రమాదం. ఇచ్ఛంపల్లి ఎత్తు పెంచడం వల్ల తెలంగాణలోని వేలాది ఎకరాల అటవీ భూమి, పలు గ్రామాలు ముంపు బారినపడటం మరో విషాదం. ఇది రెండు విధాలుగా తెలంగాణను నిలువునా ముంచుడు కార్యక్రమం. ఇక ఎగువనైనా, దిగువనైనా చుక్క నీటిని వాడుకోవాలన్నా కేంద్రం ముందు మోకరిల్లాల్సిందే. వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిందే. ఒక్కమాటలో చెప్పాలంటే తెలంగాణ భూములు ఇక ఎల్లకాలం ఎండిపోవాల్సిందే. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల ముసుగులో తెలంగాణ ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్నది. అభ్యంతరాలేవీ లెక్క చేయకుండా తమిళనాడులో › 3వ పేజీలో

## టాస్క్‌ఫోర్స్ భేటీలో ఇచ్ఛంపల్లిపై చర్చ

- తెలంగాణకు ఇబ్బంది ఉండబోదు: ఎన్‌డబ్ల్యూడీఏ › 3
- రాష్ట్రాల అభ్యంతరంతో డీపీఆర్ డెడ్‌లైన్‌పై వెనకడుగు



## ఇరాన్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడి

అణు స్థావరాలు లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో దాడి › 6